




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 12 మే 2025



# పలు పరిశ్రమల నిర్వాకం

## వాతావరణం లోకి విషవాయువులు విడుదల

◆ స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం



మిగతా 4లో



# చిరుత దాడిలో

## సాంబారు మృతి

- అడవిలో నీరు దొరక్క గ్రామాల్లోకి వస్తున్నా వన్యప్రాణులు
- వీటి దారిలోనే చిరుతలు కూడా
- చిరుత దాడిలో బలవుతున్న వన్యప్రాణులు, ఆవులు దూడలు మేకలు



మిగతా 2లో

# చల్మెడ లో ఉచిత మెగా వైద్య శిబిరం





మిగతా 8లో

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పోలీస్ కమీషనర్ అనురాధ



మిగతా 4లో

## మునిగడప ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతం

- ప్రధానోపాధ్యాయులు సమాలేటి శ్యామల
- విద్యార్థులకు విలువలను నేర్పే ఈ సమ్మర్ క్యాంప్ ఉద్దేశం

మిగతా 8లో





# చిరుత దాడిలో సాంబారు మృతి

**- అడవిలో నీరు దొరక్క గ్రామాల్లోకి వస్తున్నా వన్యప్రాణులు - వీటి దారిలోనే చిరుతలు కూడా**

**- చిరుత దాడిలో బలవుతున్న వన్యప్రాణులు, ఆవులు దూడలు మేకలు**

రామాయంపేట మేజర్ న్యూస్ రామాయంపేట మండలంలో చిరుత పేట్రేగిపోతుంది. ఈ మధ్యకాలంలో చిరుత సంచారం పట్టణ ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రైతులను తీవ్ర పాయాందోళన గురిచేస్తుంది. తాజాగా మండల పరిధిలోని కాట్రియాల గిరిజన తాండ లక్య కుంట సమీపంలో చిరుత దాడి చేసి ఓ సాంబారు అడవి జంతువును హత మార్చింది. దీంతో రైతులు తాండ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తండాకు కొద్దిపాటి దూరంలో ఈ ఘటన జరగడం పట్ల తీవ్ర భయాందోళన చెందుతున్నారు. విషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా మెదక్ డిఆర్ఓ కుద్బుద్దిన్, బీట్ ఆఫీసర్ సాయికృష్ణ గటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు రైతులు రాత్రి వేళలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లొద్దని తెలిపారు. చిరుత సంచారం కదలికలు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం చిరుత దాడిలో మృతి చెందిన సాంబారును వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ శ్రీనివాస్ పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు.







# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని శారద ఫంక్షన్ హాల్ లో రామయంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1973బి74 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కలుసుకున్నవారు అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఎంతో ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ అనుభవాలతో పాటు పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు. ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరు కావడం పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేశారు. తమకు విద్యను బోధించిన గురువు వెంకటేశ్వరరావును శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. గురువులు నాడు సూచించిన మార్గంలో నడవడం పట్లనే తాము ఈ స్థాయిలో ఉన్నామని గురువులను కొనియాడారు. నేటి యువతకు ఆ తరం గురువులు ఆదర్శంగా ఉంటారని అన్నారు. ఈ సమ్మేళనం ఒక పండగను తలపించే విధంగా ఎంతో ఆనందంగా ఆప్యాయంగా జరుపుకున్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన సాయమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 18,000 రూపాయల చెక్కును ఆదివారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు జగదీశ్వర చారి, మాజీ ఉప సర్పంచ్ రామచంద్ర పటేల్, నాయకులు శ్రీనివాస్ గౌడ్ లింగ గౌడ్, రాజా గౌడ్, కృష్ణ, అంబదాస్ గౌడ్, హనుమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చలివేంద్రాలు ప్రజలదాహార్తిని తీర్చే కేంద్రాలు

## - చలివేంద్రాలు ప్రజలదాహార్తిని తీర్చే కేంద్రాలు

శ్రీబాలాజి ఫౌండేషన్ బలరాం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు. రామచంద్రాపురం మేజర్ న్యూస్ : శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మెన్ బలరాం ఆధ్వర్యంలో రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ షాపింగ్ సెంటర్లో లో బాటసారులకు చలివేంద్రంఏర్పాటు చేయడం మరియూ మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. రామచంద్రపురం వార్తక సంఘం అధ్యక్షులు జైరామ్ గారు వర్తక సంఘం కుటుంబ సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. బలరాం మాట్లాడుతూ చలివేంద్రాలు వేసవి కాలంలో ప్రజలదాహార్తిని తీర్చేకేంద్రాలుగా సేవలందిస్తాయని శ్రీ బాలాజీ ఫౌండేషన్ ద్వారా గత 8 సంవత్సరాలుగా ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు బలరాం తెలిపారు. చలివేంద్రాల తో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలను బాలాజీ ఫౌండేషన్ ద్వారా చేయడం జరుగుతుంది. ప్రతీ ఒక్కరు సమాజసేవలో భాగమై ప్రజలకు తమకు తోచిన విదంగా సహాయసహకారాలు అందించాలని వారు ఆశాభవం వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, భూషణం,రవికుమార్ ప్రమోద్, ప్రవీణ్ కుమార్, మధుసూదన్ రావు, ప్రభాకట్ మహేష్ సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.








# ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

**: దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

**- మ్యాక్స్ ఐ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి వారి సౌజన్యంతో**

**- బిగ్ టివి ఆధ్వర్యంలో నిర్వాహణ**

**- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం**

**- చాలా సంతోషకరమైన విషయం**



దుబ్బాక మేజర్ న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట గ్రామంలో ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్ అర్ ఐ కన్వీనర్ మద్దుల గాల్ రెడ్డి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ బిగ్ టివి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ బాంబే క్లాత్ హౌస్ కామారెడ్డి వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో పేషెంట్లు వచ్చి వారి యొక్క కంటి సమస్యలను డాక్టర్లు చూపించుకోవడం జరిగిందని తెలిపారు. అవసరమైన పేషెంట్లకు కంటి అద్దాలు ఐ డ్రాప్స్ తక్షణమే అందజేయడం జరిగిందని తెలిపారు. 12 మంది పేషెంట్లకు ఆపరేషన్ అవసరం పడుతుందని వారికి కామారెడ్డి లోని మ్యాక్స్ ఐ కేర్ మల్టీప్లెక్స్ హాస్పిటల్ లో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని డాక్టర్లు తెలిపారని చెప్పారు. రాబోయే రోజుల్లో మండలంలో మరిన్ని ఉచిత మెగా క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బ్యాగరీ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవర మైపాల్ యాదవ్, ఎర్రోళ్ల బాల్ నర్సు, మహమ్మద్ హైమద్,మ్యాదరి కిషోర్, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ మధు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేర్ పల్లి తరుణ్, పెద్ద ఎత్తున పేషెంట్లు పాల్గొన్నారు.

# చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ౭౭వ ఆర్థిక సాయం



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం చౌదరిపల్లి గ్రామం లో చింత వెంకటేశం రమ్య నిరుపేద కుటుంబం వెంకటేశం ప్రైవేట్ కంపెనీ లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత నెల లో కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక వెంకటేశం చనిపోవడం జరిగింది. వారికీ భార్య రమ్య. ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారని చెలిమి ఫౌండేషన్ దృష్టికి గుంటుకు శ్రీనివాస్ తెలుపగ. చింత వెంకటేశం కుటుంబానికి ఆర్థిక భరోసాగా 3500 రూపాయల నిత్యావసర సరుకులు, 11500 రూపాయలు కలిపి మొతంగా 15000 రూపాయలు చెలిమి ఫౌండేషన్ ద్వారా సహాయం చేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, టెంటు నర్సింలు, ఇబ్రహీం, నాగపూరి రమేష్, గుర్రం తులసి దాస్, పిట్ల ఆంజనేయులు, జూపల్లి బాలకుమార్, పెద్దూరి శ్రీనివాస్,యాట ఆంజనేయులు, చౌదర్ పల్లి ఆశోక్ తదితరులు పాల్గొన్నారు

# సిఆర్ ఫౌండషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...

## ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని లోని సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వరరావు పాలీ క్లినిక్ %డ% రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నస్టిక్ సెంటర్, జయంతి హాస్పిటల్స్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె. నారాయణ ,జనరల్ సెక్రటరీ ,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి , కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్ర శేఖర్ రావు ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ సి ఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలను కొనియాడారు. వైద్యులు నిర్వాహకుల నిస్వార్థ సేవను ప్రశంసించారు. పేదలకు ఆరోగ్య సంరక్షణ అందించడంలో ఇటువంటి చొరవల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజని, సీఆర్ పాలీ క్లినిక్ సలహాదారు మరియు (ఛైర్మన్, ఐ ఎఫ్ సి ఏ ). , డాక్టర్ బి. రంగారెడ్డి ,సీఓఓ విజయ లక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్షులు డాక్టర్ టి. సురేష్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర (కార్డియాలజిస్ట్, జయంతి హాస్పిటల్స్), సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ హోమ్ ఫర్ ఏజ్డ్,ఎన్ ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్, మహిళా సేవా కేంద్రం సభ్యులుబీ కనెక్ట్ దయాగ్నోస్టిక్స్, మా ఎన్ ఎన్ టి హాస్పిటల్స్ మరియు హీలియోస్ నుండి వాలంటీర్లు సహా అనేక మంది ప్రముఖ వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బిసి రిజర్వేషన్లను

# వెంటనే అమలు చేయాలి

- కేంద్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి
- గ్రామాలలో బిసి ఉద్యమం ప్రారంభం
- ఈనెల 18న కొల్లాపూర్ లో జరిగే రిలే నిరహార దీక్షను విజయవంతం చేయాలి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బిసి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం బిజినేపల్లి సల్కార్‌పేట్ లో బిసి కులాలు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, 42 శాతం బిసి రిజర్వేషన్‌ల ఆశయ సాధన సమితి జెఎసి రాష్ట్ర ముఖ్య నాయకులు శివార్చక విజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. గ్రామాలలో బిసి కులాలన్నీ ఏకతాటిపై కొచ్చి నలభై రెండు శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాటం చేయాలని బిసి కులాలకు పిలుపునిచ్చారు. గ్రామాలలో బిసి కులాలన్ని సమాలోచనలు చేస్తున్నాయని తెలిపారు. ఈనెల 18వ తేదీన 42 శాతం బిసి రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు కొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంలో బిసి కులాలతో రిలే నిరహార దీక్ష చేపడుతున్నామన్నారు. రిలే నిరహార దీక్షను బిసిప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ రాములు, ఆంజనేయులుముదిరాజ్, శివ, వాల్మీకి, మైబుస్‌యాదవ్, భగవంతుయాదవ్, శ్రీశైలంచ బిసి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో వరల్డ్ లూపస్ డే అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ లుపస్ డే ను పురస్కరించుకుని శనివారం ఉస్మానియా ఆసుపత్రిలో డి.వి.ఎల్.డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో సెమినార్‌తోపాటు ఆవేర్‌నెస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జనరల్ మెడిసిన్ హెచ్.ఓ.డి. డా. ప్రేమ్‌కుమార్



డాక్టర్ల బృందం తరపున నిర్వహించిన ఆవేర్‌నెస్ కార్యక్రమం సూపరింటెండెంట్ కార్యాలయంనుంచి ర్యాలీగా బయలుదేరి,క్యాజువాల్టీ బ్లాక్‌వరకు చేరింది. ఈ సందర్భంగా హెల్తీ స్కీన్,హెల్తీ బాడీ, హెల్తీయర్ నేషన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలాజీ డిపార్టుమెంట్ ఆర్.ఎం.ఓ.-1 డా. జయకృష్ణ, ఆర్.ఎం.ఓ. డా. మహ్మద్ రఫీ,డా. కవితఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు చేయూతనిస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హోప్ ఆఫ్ హంగర్ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య నియోజకవర్గంలో విద్యార్థులకు, వృద్దులకు, వికలాంగులకు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం చేస్తూ పేదలకు చేయూతగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకకురాలు ఆలేఖ్య ఆధ్వర్యంలో కందుకూరి రేఖకు తోపుడు బండి, వికలాంగుడు బాల్ రెడ్డి కి వీల్ ఛైర్ ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతులమీదిగా అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మానవత దృక్పథంతో సమాజ సేవ చేసే అదృష్టం కొంతమందికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా నిలువలని వ్యవస్థాపకురాలు ఆలేఖ్య, భర్త రవికుమార్, తండ్రి వెంకటేశ్వర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 125 గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని నర్సింహా స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి ప్రాచీన, మహిమాన్విత స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, వాహిద్, శివ నాయక్, ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఎ.ఇంద్రసేనా గుప్తా, యాదగిరి, శ్రీరాములు, సురేష్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓ ఉద్యమకారుని జీవితం

## 'నక్సలిజం నాకేం నేర్పింది?'పుస్తకం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఎస్ఎఫ్ఐ విద్యార్థినాయకునిగా సీపీఐ(ఎం) లోపనిచేసిన ఓ యువకుడు 1973-77లోక్యాంపస్ రాజకీయాల ప్రభావంతో నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ఆ సిద్ధాంతాలు నచ్చక తిరిగి సీపీఐ(ఎం)లో చేరి జీవితాంతం ప్రజాజీవితంలోనే ఉంటూ సామాజిక ఉద్యమనేతగా ఎదిగిన జి.రాములు జీవిత ఉద్యమ చరిత్రను,అనుభవాలను ఓ పుస్తకంగా తీసుకువచ్చాడు. 'నక్సలిజం నాకేం నేర్పింది?'-పుస్తకం శీర్షిక.అంబేద్కర్ భావజాలంతో చెలరేగిన పలుప్రశ్నలకు సమాధానం దొరకక, నక్సలిజం సిద్దాంతాలకు-వాస్తవ సామాజిక ,రాజకీయ పరిస్థితులకు సమన్వయం కుదరక నక్సలైట్ ఉద్యమానికి వీడ్కోలుపలికి జనజీవనస్రవంతిలో ప్రజాస్వామ్యవిధానాలవైపు వచ్చిన ఎదుగుదలను,మార్పును ఈ పుస్తకంలో రచయిత తెలిపాడు. 20చాప్టర్లు164పేజీల్లో ఈ ఆత్మకథలాంటి ఉద్యమచరిత్రను జి.రాములు వివరించిన తీరు బావుంది.పాఠకునిలో ,ప్రజాఉద్యమాల్లో గడుపుతున్న ఉద్యమకారులకు స్ఫూర్తినిచ్చేలా ఈ రచన ఉంది. ఓ ఉద్యమ చరిత్రను గ్రంథస్థం చేసిన జి.రాములకు మనం రుణపడి ఉంటామనడంలో సందేహంలేదు.గాయాల చిరునామా, ఆత్మగౌరవం నింపిన అంబేద్కర్ చరిత్ర,సీపీఎంకి దూరం జరిగి,నక్సలిజం వైపు అడుగులు,జవాబుదొరకని ప్రశ్నలు,నక్సలిజానికి గుడ్‌బై,మళ్ళీ సీపీఎం ప్రవాహంలోకి...ఇలా పలు శీర్షికలతో ఈ పుస్తక రచన సాగింది.సామాజిక రాజకీయ ముఖచిత్రాన్ని అర్థం చేసుకునేందుకు ఈ రచన ఉపకరిస్తుంది!

# శ్రీ భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ భూలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుని నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ అమ్మవారిని కోరుకున్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మరియు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి నెహ్రూ నాయక్, విట్టల్ డాక్టర్, మాజీ సర్పంచ్ ఈశ్వరప్ప దత్తు గౌడ్ మాజీ ఎంపీటీసీ, వెంకట్ సాగర్, శ్రీనివాస్ నాయక్ మరియు తుర్కపల్లి గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పార్థివ దహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన దూదేకుల ఖాయిం మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగ్రానికి వెళ్లి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ మాజీ సర్పంచ్లు పండరి, బీతయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# నాపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోండి


## : మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ తమపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ హెచ్చరించారు. ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్ నివాసంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చింత గోపాల్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ తన ఇల్లు శిథిలావస్థలకు చేరడంతో కూల్చి కొత్తగా నిర్మిస్తున్నానన్నారు. తాను తాత్కాలికంగా వేరే బిల్డింగ్ లో నివాసం ఉంటున్నానన్నారు. తన కుటుంబంలో ఆరోగ్య సమస్య ఉండడంతో ప్రస్తుతం నివాసం ఉంటున్న బిల్డింగ్ ఎక్కడ దిగడం ఇబ్బందిగా మారిందన్నారు. తాత్కాలికంగా లిఫ్ట్ నిర్మాణం చేపట్టడానికి అధికారుల వద్ద మూడు నెలలకి క్రితమే అనుమతి పొందడం జరిగిందన్నారు. కానీ మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ తనపై, ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. మున్సిపల్ చైర్మన్ చేసిన అనుభవం ఉన్న నాయకుడు ఇలాంటి అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. మునిపల్లి సత్యనారాయణ అసైన్డ్ భూమిలో సర్వే నంబర్ 590/1/2/1 లో నిర్మిస్తున్న కమర్షియల్ షెడ్డును తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, కోడూరు అంజయ్య, పిల్లిగుండ్ల వీరేశం, ఇంద్ర మోహన్ గౌడ్, ఆకుల శివకుమార్, సాతాని శ్రీశైలం, విద్యాసాగర్ రెడ్డి, ప్రకాష్,నాగుల విజయ్ కుమార్, బరాడి శివ, నజీర్, సమీ తదితరులు పాల్గొన్నారు.

# పలు పరిశ్రమల నిర్వాకం వాతావరణం లోకి విషవాయువులు విడుదల

## ◆ స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం



జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం మున్సిపల్ పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా వాయు కాలుష్యం, రసాయన విశా వాయువులను వాతావరణం లోకి విడుదల చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష వాయువులు గాల్లోకి చేరి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమల వ్యవహారంపై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాతావరణం లోని మార్పులు అదులుగా చేసుకొని పరిశ్రమల



యజమాన్యం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగ మండిపడుతున్నారు. పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు, స్థానిక ప్రజలకు ముక్కుపూటలు అదిరేలా వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారు. విషవాయువులు వ్యాపించాయని తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల పై పిసిబి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.డి ఖయ్యాం ఆదివారం అకాల మరణిం విషయం తెలుసుకొని వారి స్వగ్రహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ధైర్యం చెప్పిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి వారి వెంట మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి మండల సీనియర్ నాయకులు మల్లొడ్డి తుకారం మల్దొడ్డి విట్టల్ హన్మంతురెడ్డి, మల్దొడ్డి పండరి దాడి సాయిలు యం.కృష్ణ మచెందర్ బైండ్ల అశోక్ హైమద్ మోతి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - పోలీస్ కమీషనర్ అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సులభంగా డబ్బులు సంపాదించాలానే అత్యాశ చివరికి ఇబ్బందుల పాలు చేస్తుందని పోలీస్ కమీషనర్ అనురాధ ఆదివారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరం జరిగిన గంట(గోల్డెన్ అవర్)లోపు 1930 నంబర్ కు లేదా www.cyber-crime.gov.in వెబ్ సైట్లో పిర్యాదు చేయడం ద్వారా పోగొట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే అవకాశం ఎక్కువ ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్ కి ఆఫర్లు,డిస్కౌంట్ల పేరుతో వచ్చే లింక్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్ లకు,కొత్త నంబర్ల నుండి వచ్చే ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మొబైల్ హ్యాక్ అయ్యే అవకాశం ఉన్నందున వాటి పట్ల స్పందించవద్దని,సైబర్ మోసగాళ్లు ట్రాప్ చేయడానికి ,ఫ్లీప్ చేయడానికి విభిన్నమైన కార్యనిర్వహణతో బయటకు వస్తున్నారని వాటిని కట్టడికి అప్రమత్తత, అవగాహనే ఆయుధమని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల తీయని మాటల వలలో పడి వ్యక్తిగత విషయాలు, ఫోటోలు అస్సలు ఇవ్వవద్దని,వ్యక్తిగత విషయాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఏమరుపాటుగా ఉండవద్దని ,సోషల్ మీడియా అకౌంట్స్ కి తప్పని సరిగా ప్రొఫైల్ లాక్ పెట్టుకోవాలని, సోషల్ మీడియా వేధికాకగా వేధిస్తే తక్షణమే పోలీస్ వారిని స్పందించాలని తెలిపారు. సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోరాదని సూచించారు.

# వైద్యుల పర్యవేక్షణలో మాత్రలు వాడాలి

✦ బిగ్ టీవీ ఆధ్వర్యంలో గుడికందుల లో ఉచిత వైద్య శిబిరం : కో ఆపరేటివ్ చైర్మన్ కన్నయ్య హరికృష్ణ రెడ్డి

తొగుట, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ పౌష్టికమైన ఆహారం తీసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వైద్యులు సూచించారు. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే మందులను తీసుకొవాలని పలు సూచనలు చేశారు. దీర్ఘకాలిక రోగాలు ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించాలని వారు తెలిపారు. బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం ఆనందంగా ఉందని సిద్దిపేట తెలంగాణ డెంటల్ హాస్పిటల్, శోభ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, లోహిత్ సాయి హాస్పిటల్, సిరి పిల్లల హాస్పిటల్ డాక్టర్లు వెల్లడించారు. అనంతరం బిగ్ టివి ఆధ్వర్యంలో డాక్టర్లను గ్రామ నాయకులను సన్మానించడం జరిగింది.

మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో బిగ్ టీవీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది గ్రామంలో పలు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు దంత పరీక్షలు, ఎక్స్ రే మరియు ఇ.సీ.జీ పరీక్షలు చేసి వారికున్న పలు రోగ సమస్యలను గుర్తించి మందులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... బిగ్ టీవీ ఆధ్వర్యంలో ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం గొప్ప విషయం అని బిగ్ టీవీ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య సేవలు అందించాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.. పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. బిగ్ టీవీ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమని అన్నారు. అత్యాధునిక కాలంలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకోవద్దు అని తెలిపారు. ఈ ఉచిత క్యాంపుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు హాజరై వైద్య పరీక్షలు చేసుకున్నారని హరికృష్ణ రెడ్డి తెలిపారు.. ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైర గౌడ్ మాట్లాడుతూ..మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందించడం నేడు పేద ప్రజలకు వైద్యం చేయించుకోలేని స్థితిలో



అనేక కుటుంబాలు గ్రామాల్లో ఉన్నాయని గ్రామాల్లో పూర్తి స్థాయి ఆరోగ్యం అందించే విధంగా చూడాలని కోరారు. బిగ్ టీవీ వారికి వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి విభీషణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు ఆరోగ్యం బాగుంటేనే మనం అన్ని విధాలుగా బాగుంటామని మనిషికి ఆరోగ్యం సహకరించకపోతే దేనిలో మనం ముందుకు వెళ్ళలేమని ఆరోగ్య విషయంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ఆరోగ్య పరికరలను తీసుకొచ్చి గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులకు ఉచిత వైద్యం అందించి అన్ని పరీక్షలు చేసి మందులను ఉచితంగా ఇవ్వడం ఆనందకరమన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యనికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు అన్నారు....

ఈ కార్యక్రమంలో వైద్య బృందం సిబ్బంది, తాజా మాజీ సర్పంచ్ గంగనీగళ్ళ మల్లయ్య, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మల్లుగారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎల్లం, బురెడ్డిగారి బాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బడుగు భాస్కర్, మరియు గ్రామ ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడుపాయల లో భక్తుల సందడి

పాపన్నపేట మేజర్ న్యూస్:పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నది పాయలలో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో అమ్మవారి దర్శనానికి కొంత సమయం పట్టింది.కొంత మంది భక్తులు అమ్మవారికి

**ఓడి బియ్యం పోసి తలనీలాలు** ,బోనాలు సమర్పించి వివిధ రూపాలలో తమ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కోరికలు తీర్చే తల్లిగా భావించి చల్లగా చూడు దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ రవి



కుమార్ ప్రతాపరెడ్డి శ్యామ్ బ్రహ్మచారి తదితరులు ఏర్పాట్లు చేశారు పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించినారు.

# కాటేజీ నిర్మాణం కోసం విరాళం అందజేత



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయా లో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్మించే 100 రూముల కాటేజీలో ఒక్కొక్క కాటేజీకి 15 లక్షల రూపాయలు విరాళంగా నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఉప్పల శ్రీనివాస్, కళ్యాణి దంపతులు పదిహేను లక్షల రూపాయల విరాళం చెక్కు రూపంలో శనివారం రోజున కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ కు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అంజి రెడ్డి ఉన్నారు .ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తుల వసతి గురించి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు కమిషనర్ ఆదేశాల మేరకువంద గదుల కాటేజీ(సత్ర0) నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ సత్రం పూర్తయితే భక్తులకు వసతి కల్పించిన వారమైతమని వారు తెలిపారు. ఈ సత్ర నిర్మాణానికి సుమారు 17 కోట్ల రూపాయలు వ్యయంతో ఎస్టిమేట్లు వేయడం జరిగిందని గ్రౌండ్ ఫ్లోర్ కాటేజీలు సుమారు ఐదు కోట్ల రూపాయలు దేవస్థాన నిధులతో తెలంగాణ దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని ఈవో తెలిపారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఏ దేవాలయం అభివృద్ధి చెందాలంటే దాతల సహకారంతో అభివృద్ధి జరుగుతుందని ఈవో అన్నారు .దేవాలయంలో ఉన్న దాతలకు ధర్మకర్తల మండలి వారితో చర్చించి త్వరలోనే గుర్తింపు కార్డు అందజేస్తామని ఈవో తెలిపారు.

# ఘనంగా కొలన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డిజైర్ సొసైటీలో మాజీ జెడ్పిటిసి సోదరుడు టిఆర్ఎస్ యువత నాయకులు నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిజైర్ సొసైటీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు, పండ్లు అందజేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా భోజన వసతి కల్పించారు. విద్యార్థులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మైనార్టీ సోదరులు, సొసైటీ నిర్వాహకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎప్సెట్ ఎంట్రన్స్ ఫలితాల్లో సత్తా చాటిన జిన్నారం గురుకుల విద్యార్థులు - 10 మంది విద్యార్థులు ఎంపిక



జిన్నారం మేజర్ న్యూస్:తెలంగాణ ఎప్సెట్ 2025 ఫలితాల్లో జిన్నారం గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ పేర్కొన్నారు. అగ్రికల్చర్ ఫార్మసీ విభాగాల్లో పదిమంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. మహేష్ అత్యుత్తమ ప్రతిభతో 67.72 మార్కులతో 8518 రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ వెంకటనారాయణ తో పాటు వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య ఇతర అధ్యాపకులు అభినందించారు.

# ఆపన్నహస్త మిత్ర బృందం ఆధ్వర్యంలో 105 వ ఆర్థిక సహాయం



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ తానే దార్ పల్లి గ్రామానికి చెందిన జామకాయల కనకయ్య ఇటీవలనే అనారోగ్యంతో మృతి చెందారు దీనితో భార్య, ఇద్దరు పిల్లలు అనాథలుగా మారరు, భార్య పుణ్యవతి మానసిక ఆరోగ్యం సరిగా లేక మంచాన పడ్డది. ఎటు నడవలేని పరిస్థితి, కూతురు ఇంటర్మీడియట్, కొడుకు 9వ తరగతి చదువుతున్నారు. వీరికి ఎటువంటి ఆర్థిక సంపాదన లేకపోవడంతో కూతురు కాలేజీకి వెళుతూ తల్లిని చూసుకుంటూ ఉన్నంతలో కుటుంబాన్ని గెట్టుకొస్తుంది. ఆపన్నహస్త మిత్ర బృందం దృష్టికి రాగా ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా ఒక నీరుపేద మాతృమూర్తి కుటుంబానికి తమ వంతు సహాయంగా 20 వేలు రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోషాధి కారి కొల్లూరి శ్యామ్, సహాయ కార్యదర్శి కొలిచెలిమే స్వామి, సభ్యులు విశ్వేశ్వర రావు, ప్రకాశ్ తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఉండాలి : వర్టెక్స్ వర్మ



కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధి శ్రీనివాస కాలనీ పర్వతవర్ధని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రముఖ భవన నిర్మాణ సంస్థ వర్టెక్స్ అధినేత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులు నూతనంగా నిర్మించిన మహా మండపం, రాజగోపురం శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం వైభవంగా జరిగాయి. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు, కాలనీవాసుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వర్టెక్స్ వర్మ, లక్ష్మీకుమారి దంపతులు మహోత్సవాల్లో శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో పూజలు జరిపించి రాజగోపురం శిఖర ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా వర్టెక్స్ వర్మ మాట్లాడుతూ ప్రజలందరిపై భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకున్నట్లు అన్నారు. పాడిపంటలతో ఉభయ తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మహా మండపం, నూతన రాజగోపురం నిర్మాణపు దాత వేగేశ్న వెంకటరాయ వర్మ (వర్టెక్స్ వర్మ), ధర్మపత్ని లక్ష్మీకుమారి దంపతులకు కాలనీవాసులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు శనగవరపు యశ్వంత్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిగాయి. హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.


# చర్లపల్లిలో రేస్క్యు చేసి వృద్ధురాలిని కాపాడిన ఫైరేస్టేషన్ సిబ్బంది

## సిబ్బందిని అభినందించిన అధికారులు, కాలనీవాసులు

కాప్రా : మేజర్ న్యూస్ ఆపదలో ఉన్న ప్రజలకు సేవలు అందించేందుకు అగ్నిమాపకశాఖ ఎప్పుడు ముందుంటుందని చర్లపల్లి ఫైర్ స్టేషన్ అధికారి కె.చంద్రశేఖర్ తెలిపారు. అపదలో ఉన్న వృద్ధురాలును రెస్కు చేసి చర్లపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది కాపాడారు. వివరాల్లోకి వెలితే చర్లపల్లి శిల్పానగర్ కాలనీలో జానకి(72) పిల్లలు విదేశాల్లో ఉండటంతో అపార్ట్మెంట్లో 5వ అంతస్తులో ఒంటరిగా ఉంటుంది. శనివారం గదిలోకి వెల్లిన జానకి డోర్ లాక్ చేసుకుని తన పని చేసుకుంటుండగా కాలుకు దెబ్బ తగిలి గదిలో పడి ఉంది. డోర్ గడియ తీయలేక బయటకు రాలేక ఒంటరిగా ఉండిపోయింది. పక్కన ఉన్నవాళ్లకు ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించింది. కాలనీవాసులు చర్లపల్లి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ అధికారి చంద్రశేఖర్ అధ్వర్యంలో సిబ్బంది అపార్ట్మెంట్ వద్దకు చేరుకుని రేస్కు చేసి గది వెనక నుంచి లోనికి వెల్లి వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చారు. రిస్క్యూ చేసిన ఫైర్ మెన్ నవాజ్ రెడ్డి, శ్రీనివాస్, మురిగేనష్, డ్రైవర్ అపరేటర్ నవీన్ రెడ్డి, హెూంగార్డ్ సంజయ్ లను కాలనీవాసులు, ఫైర్ అధికకారులు అభినందంచారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి జీవిత చరిత్ర 'అలుపెరుగని యోధుడు గురునాథుడు'...!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణరైతాంగ సాయుధ పోరాటయోధుడు కొండవీటి గురునాథ్‌రెడ్డి.కమ్యూనిస్టులు కూడా అంతగాప్రచారం చేయలేదు.తన చరిత్రను, ప్రచారాన్ని కూడా ఈ యోధుడు ఎన్నడూ కోరుకోకపోవడం విశేషం.శాసన సభ్యునిగా కూడా ప్రజామోదంతో అసెంబ్లీ లో ప్రవేశించడం మరో విశేషం.సైన్స్ ఆరాధకునిగా,పరిశోధకునిగా సొంతగా ప్రతిభ చాటాడు. గ్రంథాలయ ఉద్యమకారుడు కూడా.కమ్యూనిస్టు ఉద్యమకారులకు స్ఫూర్తిగా కొండవీటి సోదరులు కీర్తిపొందారు.సంపూర్ణజీవితం జీవించి గొప్పప్రజాజీవితాన్ని మనకు చరిత్రగా అందించారు. ఈ చరిత్రను ఓ సంపాదకురాలిగా,రచయిత్రిగా గ్రంథస్తం చేసారు సీనియర్ జర్నలిస్టు డా.షేక్‌హసీనా. కమ్యూనిస్టులు రాసుకోని చరిత్రను వెలికితీసి పుస్తకంగా తీసుకువచ్చారు ఈ జర్నలిస్టు,కుటుంబసభ్యయల సహకారంతో ఈ విజయం సాధ్యమయింది.180పేజీల్లో12 అధ్యాయాలతో,అపురూపమైన ఫోటోలతో ఎంతో చక్కగా తీర్చిదిద్దిన ఈ పుస్తకం ఉద్యమకారులకు స్ఫూర్తినిస్తుంది. మనకు తెలియని మన యోధుని చరిత్రను ఓ సారి తెలుసుకున్నట్లవుతుంది. ఎంతోకాలంగా కొండవీటి కుటుంబసభ్యులు ఎదురుచూస్తున్న ఈ చరిత్రపుస్తకంగా మనముందుకు రావడం విశేషం!

# వట్టినాగులపల్లిలో ప్రజలకు అండగా ఉంటాం : బ్యాగరి విష్ణువర్ధన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 11): వట్టినాగులపల్లిలో ప్రజలకు తన వంతుగా అండగా ఉంటానని బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన దార అంతయ్య, సుమిత్ర కుమార్తెల వివాహానికి విష్ణువర్ధన్ తమ వంతుగా సహాయంగా పుస్తె మెట్టెలు అందజేశారు. అనంతరం బ్యాగరి విష్ణువర్ధన్ మాట్లాడుతూ.. పేదలకు స్థానికంగా అండగా నిలుస్తున్నామని వివరించారు.

# నేటి పొదుపు రేపటి భవిష్యత్‌కు మదుపు

★నవ కార్మిక ప్రగతి సొసైటి పొదుపు సంఘం 13 వార్షికోత్సవం



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మే 11): పొదుపు చేయడ ంతో రేపటి భవిష్యత్‌కు పెట్టుబడిగా తయారు అవుతుందని, తమ ఆర్థిక అవసరాలు తీరి ఇతర ఉపయోగాలు ఆసరగా నిలుస్తుంది. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నవ కార్మిక ప్రగతి సొసైటీ పొదుపు సంఘం 13 వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఉదయం భారతమాత విగ్రహనికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం సభను ఉద్దేశించి సభ్యులు ప్రసంగించారు. సొసైటి వార్షిక నివేదిక కార్యక్రమాలపై చర్చ సూచనలు సలహాలు తీసుకున్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. సంఘంలో సభ్యుల సభ్యత్వం,పొదుపులు, రికవరి, అప్పులు, ప్రత్యేక అప్పులు, వడ్డీలు, ఆలస్య రుసుము విపత్ సహాయ నిధి, 65 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్, భీమా వంటి అంశాలు, సంఘంలో సభ్యులుగా ఉండి మరణిస్తే దహక సంస్కారాలకు 9 వేల రూపాలు,4 వందల రూపాయలు పెన్షన్, నవకళ్యాణ జ్యోతి కింద పెళ్ళయిన అమ్మాయికి 18 వందల 16 ఇవ్వడం జరుగుతుందని సభ్యులు వివరించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక,ప్రస్తుత అధ్యక్షులు నవాబ్‌పేట్ అంజనేయులు, సలహదారులు రావులగల యాదగిరి, ఉపాధ్యక్షురాలు ఇక్కె సత్తమ్మ, కార్యదర్శి నర్సింహ యాదవ్, కోశాధికారి బాస శంకర్ పాలకవర్గం మహేష్ కుమార్, స్వరూప, చంద్రశేఖర్, వి.అంజనేయులు, కృష్ణ, బుదుముల కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

# మాతృ దినోత్సవ శుభాకాంక్షలు

"మాజీ మంత్రి శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి"



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 11): మహేశ్వరం నియోజ కవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని చందన చెరువు పై మాతృ దినోత్సవాన్ని పురస్క రించుకొని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హృదయపూర్వకంగా మాతృ మూర్తులకు మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు ఆమె కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు... స్త్రీ తన ప్రాణాన్ని పణంగా పెట్టి మరో జీవికి జన్మనిస్తుందని, అమ్మకు ఎవరైనా ఆవేదన కలిగించవద్దని కోరారు. తల్లి అనేది ప్రతి మనిషి జీవితంలో వెలకట్టలేని పాత్ర అని తల్లి ప్రేమ త్యాగం సార్వకాలికం అని తెలిపారు. ప్రతి తల్లికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నాయకురాలు స్థానిక నాయకులు పాల్గొన్నారు మహిళా శక్తిని గౌరవించే ఈ అర్థవంతమైన వేడుక అందరిని ఆకట్టుకుందినీ పలువురు కొనియాడారు.

# వీరయోధునికి నివాళి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద కొబ్బరిబోండాలు అమ్మే హిమావత్ చందు నాయక్, కళ్యాణ్‌నాయక్‌ల చుట్టాల బ్బాయే వీరయోధుడు ఎం.మురళీనాయక్. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఏపీకి చెందిన మురళీనాయక్ అమరుడయ్యాడు. మురళీనాయక్‌కు హిమావత్‌చందునాయక్, కళ్యాణ్‌నాయక్ కుటుంబసభ్యులు ఘననివాళులు అర్పించారు.

# రక్త దానం ప్రాణదానంతో సమానం

▸▸ చేపూరి శంకర్ సేవలు హర్షణీయం ▸▸ స్ఫూర్తి సేవా సమితి

అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ అన్నారు. తలసేమియా బాధితుల సహాయార్థం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ చేస్తున్న బ్లడ్ క్యాంప్‌లతో ఎంతో మంది బాధితులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరంలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్న సంజయ్‌కుమార్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంజయ్‌ను అభినందిస్తు నిర్వాహకులతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రశంసా పత్రం అందజేశారు. సమాజ హితం ప్రతి ఒక్కరు రక్త దానం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చీరల పంపిణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః కొల్లినాగేశ్వరరావు,మార్టి పవన్‌కుమార్– మమత, కేబీజయహరి,జంగిలి శ్రీనివాస్,మాధవి( వికలాంగుల సంక్షేమ సంస్థ ),జర్నలిస్టులు–తొట్టెంపూడి సాంబశివరావు,యడవల్లి సురేశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రపంచ మాతృదినోత్సవం త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20మంది మాతృమూర్తులకు చీరలను పంపిణీ చేసారు.మజ్జిగ పంపిణిః చిక్కడపల్లి శ్రీకృష్ణమందిరం వద్ద వేసవి ఎండలకు ఉపశమనంగా బాటసారులకు మజ్జిగపంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవీనాగుప్త,కే.కృష్ణ,జి.రమేశ్,కేవల్‌బాయ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# కార్మికసమ్మెకోసం సన్నాహం!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ మే20 దేశవ్యాప్తసార్వత్రిక సమ్మె,సన్నాహక కార్మికసంఘాల జాయింట్‌సదస్సు బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో జరిగింది. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కార్మికసంఘాల నేతలు కోరారు. సమ్మెను అసంఘటిత ,సంఘటిత కార్మిక సంఘాలు ,కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.భవననిర్మాణ కార్మికులు ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లి ప్రేమకు పాలు పునాదిగా హెరిటేజ్ ఫుడ్స్ స్ఫూర్తిదాయక ప్రచారం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ డెయిరీ సంస్థ హెరిటేజ్ ఫుడ్స్ మాతృదినోత్సవం సందర్భంగా హృదయాన్ని హత్తుకునే విధంగా నూతన బ్రాండ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. 'ది పవర్ ఆఫ్ లెర్నింగ్ ఓవర్ విన్నింగ్' పేరుతో ఈ ప్రచారాన్ని సక్రమంగా ముందుకు తీసుకెళ్తున్న సంస్థ, తల్లుల ప్రేమ, అనురాగం, పిల్లల అభివృద్ధిపై వారి శ్రద్ధను సమాజానికి చాటేలా చేసింది. తల్లులు తమ పిల్లలను విజయం కన్నా అభ్యాసంపై దృష్టిపెట్టేలా ప్రేరేపించే విధంగా ఈ ప్రచారం రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా మాట్లాడుతూ, "తల్లులుగా మన బాధ్యత కేవలం విజయం సాధించడమే కాకుండా, పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడమే ముఖ్యమని భావిస్తున్నాం" అన్నారు. స్వచ్ఛత, నాణ్యతపై నిబద్ధతతో ఉన్న హెరిటేజ్ సంస్థ, తల్లులకు విశ్వసనీయ భాగస్వామిగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. సీఈఓ శ్రీదీప్ కేశవన్ మాట్లాడుతూ, "పాలు అనేవి పోషకాహార వనరుతో పాటు, సంరక్షణకు చిహ్నంగా మారాయి. ప్రతిరోజూ తల్లుల ప్రయాణంలో మేము భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో ఈ ప్రచారాన్ని తీసుకొచ్చాం" అని పేర్కొన్నారు. సంస్థ ప్రతి రోజు 25కిపైగా నాణ్యత పరీక్షలు నిర్వహిస్తోందని తెలిపారు.

దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న హెరిటేజ్ ఫుడ్స్, 1.5 మిలియన్ల కుటుంబాలకు సేవలందిస్తోంది. డెయిరీ ఉత్పత్తులతో పాటు పశువుల దాణా వ్యాపారంలోనూ సంస్థ పట్టు సాధించింది. వ్యవసాయానికి అనుకూలంగా పనిచేస్తూ 11.70 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉంది. తాజాగా ప్రారంభించిన ప్రచారం "ప్యూర్ హెరిటేజ్ మిల్క్" ద్వారా తల్లులకు పిల్లల పోషణలో సహకరించే భాగస్వామిగా నిలవాలన్న హెరిటేజ్ సంకల్పాన్ని చాటుతోంది. స్వచ్ఛమైన పాలతో బలమైన సమాజాన్ని నిర్మించాలన్న దృక్పథంతో సంస్థ ముందుకు సాగుతోంది.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత..

### కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ తులసి నగర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి జయంతి, శ్రీ లీలాద్రి క్షేత్ర శ్రీ లక్ష్మి నృసింహ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమం ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రోజా దేవి రంగారావు హాజరై ప్రత్యేక పూజలు చేసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడి ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా ఫౌండర్ చైర్మన్ మాధవరం కాంతారావు ఇక్కడ వెలసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మించడంలో ప్రతి సంవత్సరం లక్ష్మీనరసింహస్వామి జయంతి వైభవంగా జరుపుతారన్నారు. లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో.. ఉచిత వైద్య శిబిరం - మహిళలకు చీరల పంపిణీ



### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్





హైదరాబాద్, మేజర్ న్యూస్: మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రధాన ఆస్పత్రుల లో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యం లో,నగరంలోని బీకే గూడ ప్రాంతంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.సుమారు 80 మందికి ఎత్తు, బరువు, బీపీ,రక్తపోటు, మధుమేహం, ఎస్‌పీఓ2, హెమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, జనరల్ ఫిజిషియన్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా అందించారు. దాంతోపాటు శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు, ఆస్టర్ డీఎం ఫౌండేషన్ సంయుక్తంగా 300 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఫైనాన్స్ విభాగాధిపతి జె. ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస సమాజసేవ ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# వీహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో మాతృమూర్తి సరస్వతికి సన్మానం

## పేదింటి అమ్మను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎన్.వినయ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంతర్జతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎన్.వినయ్ ఆధ్వ ర్యంలో వీహెచ్ పిఎస్ సంఘం నాయకులతో కలిసి మౌలాలికి చెందిన సరస్వతి అనే మాతృమూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ...సరస్వ తికి సూరజ్ (45), ప్రకాష్ (35) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు ఇద్దరు పుట్టుక తో మానసిక వికలాంగులు కావడంతో ఆ తల్లి ఎదిగిన తన కుమారులను చూసి సంతోష పడాలో...? వారి మానసిక పరిస్థితి చూసి బాధ పడాలో తెలియని పరిస్థితిలో బ్రతుకుతుందన్నారు. దీనికి తోడు అమె భర్త గత 8 సంవత్సరాల క్రితమే చనిపోయారని తెలిపారు. ఆ కుటుంబానికి కేవలం ఇద్దరు కొడుకులకు వచ్చే ఆసరా పెన్షన్ ఆధారం కావడంతో సరస్వతి హెచ్ బీ కాలనీలో చెప్పుల దుకాణం పెట్టుకొని కిరాయి ఇంట్లో ఉంటూ జీవిస్తుందన్నారు. 2018లో డబుల్ బెడ్రూం కోసం దరఖాస్తు చేసుకున్న వీళ్లకు ఇల్లు మంజూరు కాలేదన్నారు. సరస్వతి వితంతువు పెన్షన్ కోసం దర ఖాస్తు చేసు కున్నా ఇప్పటి వరకూ మం జూరు కాలేదని చెప్పారు. తన ఆర్థిక పరిస్థితి బాగా లేక పో యినా ఆ తల్లి తన ఇద్దరు కుమారులను పెంచి పోషిస్తుందని చెప్పారు. ప్రభుత్వం వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, బతుకు దెరువు కోసం లోన్ ఇచ్చి కొత్త డబ్బా పెట్టుకోడానికి సరస్వతికి సహాయం చేయాలని వినయ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.శాంతాబాయి, బి.రజిత తదితరులు పాల్గొన్నారు



## టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా.. మదర్స్ డే వేడుక

### కేక్ కటింగ్ చేసి, మహిళలకు చీరెలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ 141 డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 'మదర్స్ డే వేడుక' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు పితాని సత్యనారాయణ మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేసి, మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ.. కనిపించే దైవం అమ్మ అన్నారు. సృష్టిలో స్వచ్ఛమైన ప్రేమకి ప్రతిరూపం అమ్మ అన్నా రు. "మాతృమూర్తులు సమాజ నిర్మాణానికి ఆధారమని, వారి ప్రేమకు సాటిలేనిది ఈ లోకంలో ఏదీ లేదన్నారు. వారు వేసే బాటలే మన జీవిత మార్గదర్శకాలు" అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రణయ్ చంద్ర, నాగేశ్, రాధికా, అనూష, మేఘన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునిగడప ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతం

## - ప్రధానోపాధ్యాయులు సమాలేటి శ్యామల - విద్యార్థులకు విలువలను నేర్పే ఈ సమ్మర్ క్యాంప్ ఉద్దేశం





గజ్వేల్, మేజర్ న్యూస్ : జగదేవపూర్ మండల పరిధిలోని మునిగడప ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమాలేటి శ్యామలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాసార్ల కనకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ-స్తులు సహకరించాలని సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న నైపుణ్యాలను సెలవులలో ఇంకా బాగా అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్యామల మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, మనవత, నైతిక విలువలను వెలికి తీయడమే ఈ సమ్మర్ క్యాంప్ ఉద్దేశం అని అన్నారు. సమ్మర్ క్యాంపులో భాగంగా చిత్రలేఖనం, అందమైన చేతిరాత, పాటలు, డాన్స్, ఓరిగామి వంటి అంశాలపై విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధాన చేయడం జరిగింది చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు సిహెచ్. వెంకటరామిరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచంద్రం, టిపిటిఎఫ్ నాయకులు ఎన్ శంకర్, ఉపాధ్యాయులు చేర్యాల కృష్ణ భగవాన్ రెడ్డి, పద్మ మరియు గ్రామస్తులు ఐలయ్య ,బాలయ్య, చంద్రమౌళి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ కు సంబంధించి ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు.ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులందరూ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు నెమరు వేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు మేమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు చారి,ఉపాధ్యాయులు రమేష్, మధు,జనార్దన్ రెడ్డి, సతీష్,సత్యనారాయణ రెడ్డి,పూర్వ విద్యార్థులు జిపి స్వామి, భాస్కర్ రెడ్డి,సామల మహేష్,నిలేష్,నాగరాజు దేవేందర్,ప్రకాష్, రాజకుమార్, అబ్దుల్ పాషా, సబ్బని మహేష్, శ్రీనివాస్, వినోద్,వాసు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కి పెళ్లిరోజు శుభాకాంక్షలు

## - శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దంపతులు అపర్ణ శివరాజ్ పాటిల్ పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం నాడు వారి స్వగృహంలో బిఆర్ఎస్ నాయకులు శాలువా వేసి పూలమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, సాతాన్ని శ్రీశైలం, ఆకుల శివ, విద్యాసాగర్ రెడ్డి, కోడూరి అంజయ్య, ఇంద్రమోహన్ గౌడ్, రాజు, శ్రీనివాస్, వీరేశం, మొబీన్, నాగుల విజయ్ కుమార్, బరాడి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు







కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లో గ్రామకంఠం లో ఉన్న దుర్గమ్మ పోచమ్మలకు ఆదివారం ఘనంగా బోనాలను సమర్పించారు. ఐదవ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం గౌడ సంఘం ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ అమ్మ దీవించు తల్లి అంటూ దుర్గమ్మ పోచమ్మలకు నైవేద్యంతోపాటు బోనాలను సమర్పించారు . కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమా రాజగౌడ్,మాజీ ఎంపీటీసీ అరుణ కృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్ అశోక్ గౌడ్, ఉపేందర్ గౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, యాదగౌడ్,దుర్గ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రాజా గౌడ్, రాజేందర్ గౌడ్,శేఖర్ గౌడ్, కిరణ్ గౌడ్, నారా గౌడ్ ,శేఖర్ గౌడ్,పాపా గౌడ్, కిరణ్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రామా గౌడ్,శివకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గణేష్ గౌడ్, కృష్ణ గౌడ్,ప్రతాప్ గౌడ్, క్రాంతి గౌడ్, దిక్షిత్ గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడ లో ఉచిత మెగా వైద్య శిబిరం







రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఆర్ఎంపి, పి.ఎం.పి, బిగ్ టీవీ మరియు శ్రీకార హాస్పిటల్ కొంపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, రాచకొండ అడిషనల్ ఎస్పీ నంద్యాలనరసింహారెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆరోగ్యం కంటే మించింది ఏమీ లేదని పల్లెలలో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్య అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను గ్రామ-స్తులుసద్వినియం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ముందుండి ఆర్ఎంపి,పిఎంపి, బిగ్ టీవీ శ్రీకార హాస్పిటల్ కొంపల్లి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోఇన్చార్జి ఎస్ఐలు సృజన,నారాయణ,ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,గ్రామస్తులు ముత్యం రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామ్ రెడ్డి,బాజా రమేష్, శ్రీకర హాస్పిటల్ జనరల్ మేనేజర్ రవికుమార్,డిఎంఓ లతా, తేజ, ఆర్ఎంపీపీఎంపీలు అధ్యక్షులు బైరవరెడ్డి, బాలరాజ్,శేఖర్,రాజు,కిషన్, అంజిరెడ్డి,కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన వివాహ వేడుకలు మరియు వివిధ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్లు రాజు ప్రసాద్, సిద్దు, సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు శంకర్ చింటూ నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

